# భక్తిశ్రద్ధలతో 'గురు పౌర్ణమి'

ఓం సాయి.. శ్రీ సాయి.. జయ జయ సాయి.. నామ సంకీర్తనలతో ఆదివారం సాయి మందిరాలు మార్మోగాయి. జిల్లా వ్యాప్తంగా గురు పౌర్ణమి వేడుకలను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సాయి బాబా ఆలయాలు భక్తులతో కిక్కిరిసి కనిపించాయి. ఆలయ నిర్వహకులు సాయినాథునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రఘునాథపాలెంలోని శ్రీ అమ్ములమూర్తి సాంబశివమూర్తి ఆలయంలో నటరాజ, బాలగణేష్ అవతారాల్లో సాయి బాబా భక్తులకు దర్శనమిచ్చాడు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీలు భక్తులకు అన్నదానం చేశారు. – నెట్‌వర్క్

ఖమ్మం రూరల్: సాయిప్రబాత్‌నగర్‌లో..


బోనకల్ : స్వామివారిని అలంకరించిన పూజారులు

కూసుమంచి: నేలకొండపల్లి బౌద్ధ స్తూపం వద్ద..

పెనుబల్లి: సాయిబాబా దేవాలయంలో..

సత్తుపల్లి: కల్లూరులోని బాబా మందిరంలో..

చింతకాని: పందిళ్ళపల్లిలో పూజలు చేస్తున్న మహిళలు

వేంసూరు: సాయిబాబాకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు


పెనుబల్లి: వీ.ఎం.బంజరలో..

జయనగర్ కాలనీలో అన్నదానం చేస్తున్న భక్తులు


రఘునాథపాలెం : విజయనగర్ కాలనీలో..

మధిర : అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

అన్నదానం నిర్వహిస్తున్న ట్రస్టు కమిటీ సభ్యులు

## రాయల కుటుంబానికి పరామర్శ


శ్రద్ధాంజలి ఘటిస్తున్న తాతా మధుసూదన్, సండ్ర వెంకటవీరయ్య

తిరుమలాయపాలెం, జూలై 21: మండలంలోని పిండిప్రోలులో సీపీఐ(ఎంఎల్ మాస్‌లైన్ ) జాతీయ నాయకుడు రాయల చంద్రశేఖర్ కుటుంబాన్ని ఆదివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు–ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. చంద్రశేఖర్ భార్య విమలక్కకు, కుమారుడు పావెల్‌కు, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, ఎంపీటీసీ సభ్యుడు పులుగుజ్జు వెంకటేశ్వర్లు, నాయకులు పరికపల్లి చంద్రశేఖర్, రేపాకుల రవి, పసలాది ముత్తయ్య, తాత రవీందర్, చామకూరి వెంకటేశ్వర్లు, కిరణ్, చామకూరి వెంకన్న, గోకినపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంటపాడు సందర్శన

యానాది కాలనీని సందర్శిస్తున్న ఆర్డీవో

వేంసూరు, జూలై 21: మండలంలోని ఎర్రగుంటపాడు పంచాయతీ యానాది కాలనీని ఆర్డీవో రవీంద్రగౌడ్, తహసీల్దార్ ఎంఏ రాజు, ఎస్సై వీరప్రసాద్ ఆదివారం సందర్శించారు. అక్కడి సమస్యలను, వర్షాలతో ఎదురవుతున్న ఇబ్బందులను స్థానికుల నుంచి తెలుసుకున్నారు. నిత్యావసర సరుకులు అందిస్తామని, అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలిస్తామని హామీ ఇచ్చారు. సీపీఐ నాయకులు సమకూర్చిన బియ్యాన్ని పంపిణీ చేశారు. ఎంపీవో రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా దరఖాస్తులకు ఆహ్వానం

కూసుమంచి/ఎర్రుపాలెం, జూలై 21: కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని కూసుమంచి, ఎర్రుపాలెం మండల వ్యవసాయ శాఖ అధికారులు రామడుగు వాణి, కె.విజయభాస్కర్‌రెడ్డి వేర్వేరు ప్రకటనల్లో కోరారు. ఆగస్టు 5వ తేదీ వరకు గడువు ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు.. వాటిల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే ఈ నెల 30 లోపు ఏఇవోల వద్ద సరిచేయించుకోవచ్చని తెలిపారు.

## తీజ్ వేడుక

తీజ్ వేడుకలో గిరిజన పెద్దలు

కూసుమంచి (నేలకొండపల్లి), జూలై 21: నేలకొండపల్లి మండలం అజైతండాలో ఆదివారం తీజ్ వేడుకను గిరిజనులు జరుపుకున్నారు. గిరిజన పెద్దలు తమ ఆరాధ్య దైవాలను కొలుచుకున్నారు.

## 'ముువ్వా'కు ఎమ్మెల్యే రాగమయి అభినందన

సత్తుపల్లి, జూలై 21: రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా హైదరాబాద్‌లో ఆదివారం బాధ్యతలు చేపట్టిన ముువ్వా విజయబాబును ఎమ్మెల్యే రాగమయి పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. ఆమె వెంట నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## విజయ్‌బాబును కలిసిన కొత్వాల

ఖమ్మం వ్యవసాయం, జూలై 21: రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన ముువ్వా విజయ్‌బాబును డీసీఎంఎస్ చైర్మన్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్ కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జాలె జానకిరెడ్డి, జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న తదితరులున్నారు.

## కోనో కార్పస్ మొక్కలు తొలగించండి

సత్తుపల్లి టౌన్, జూలై 21: సత్తుపల్లి పట్టణంలోని డివైడర్లపై పెంచిన కోనోకార్పస్ మొక్కలను తొలగించాలని అధికారులను ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదివారం ఆదేశించారు. ఈ మొక్కల పుప్పొడితో ప్రజలకు ఆస్తమా, అలర్జీ, శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదముందని చెప్పారు. ఈ మొక్కలను పశువులు తినవని అన్నారు. వీటిపై పక్షులు కూడా వాలవని తెలిపారు. భూగర్భంలోని పైప్‌లైన్లు, కేబుల్ వ్యవస్థకు ఈ మొక్కలు/చెట్లు నష్టం కలిగిస్తాయని చెప్పారు. నియోజకవర్గంలోని నర్సరీల్లో కూడా ఈ మొక్కలను పెంచవద్దని, ఎక్కడా నాటవద్దని అధికారులకు సూచించారు.

## తిరుమలాయపాలెం ఎస్ఐ బదిలీ

తిరుమలాయపాలెం, జూలై 21: తిరుమలాయపాలెం ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, మహబూబాబాద్ జిల్లా గూడూరు పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆయన ఐదు నెలల క్రితమే ఇక్కడకు వచ్చారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ

విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

వైరా రూరల్, జూలై 21: మండలంలోని పాలడుగు గ్రామంలోగల జీఎస్ఎస్ డే కేర్ సెంటర్‌లో 80 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులను ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. వీటిని గ్రేస్ సర్వీస్ సొసైటీ సమకూర్చింది. ఈ సంస్థ సిబ్బంది జాన్‌డే, కేర్ సెంటర్ ఇన్‌చార్జ్ మోదుగు వినోద్‌కుమార్, టీచర్లు నవీన్, మహబూబీ, ఆయా మణి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా ఉండాలి

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 21: ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని టీపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వరరావు, విజయ్ డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రభుత్వం విడుదల చేయాలని, ఫిట్‌మెంట్ ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం పూర్వ ప్రధాన కార్యదర్శి మనోహర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డోజర్ ఢీకొని యువకుడు మృతి

ముదిగొండ, జూలై 21: ట్రాక్టర్ డోజర్ ఢీకొనడంతో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని ముత్తారం గ్రామస్తుడు నారపొంగు సింహాద్రి(20), ఆదివారం మధ్యాహ్నం తన మోటర్ సైకిల్‌పై ఖమ్మం వెళ్తున్నాడు. వనంవారి కిష్టాపురం గ్రామ శివారులో ఎదురుగా అతి వేగంగా, అజాగ్రత్తగా వచ్చిన ట్రాక్టర్ డోజర్.. సింహాద్రి బైక్‌ను ఢీకొంది. తీవ్రంగా గాయపడిన సింహాద్రిని స్థానికులు 108 వాహనంలో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. అతడు అక్కడే మృతిచెందాడు. ప్రమాద స్థలంలో ట్రాక్టర్ డోజర్‌ను పోలీసులు సీజ్ చేసి, డ్రైవర్ పణితి ప్రేమ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. సింహాద్రి సోదరుడి ఫిర్యాదుతో కేసును ఎస్ఐ నరేష్ దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యాశాఖలో సీనియర్ అసిస్టెంట్ల బదిలీలు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 21: విద్యాశాఖలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ల బదిలీల ఉత్తర్వులను వరంగల్ ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి జారీ చేశారు. సీనియర్ అసిస్టెంట్లు జోనల్ పరిధిలోకి రావడంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, మహబాద్ జిల్లాలకు బదిలీలు జరిగాయి. ఖమ్మం డీఈవో కార్యాలయంలో పనిచేస్తున్న జీఎస్ ప్రసాద్‌కు, రాధా, శాంతినగర్ స్కూల్‌లో పనిచేస్తున్న కృష్ణకుమారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేటాయించగా, గర్ల్స్ హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉషాకి వరంగల్ బీఈడీ కళాశాల, నందకిశోర్, షకీల్‌కు వరంగల్ డీఈవో కార్యాలయం, శశికుమారికి ఆర్జేడీ కార్యాలయంలో పోస్టింగ్ ఇచ్చారు. ఖమ్మం జిల్లా డీఈవో కార్యాలయానికి వరంగల్ డీఈవో ఆఫీస్ నుంచి శైలజ, వరంగల్ బీఈడీ కళాశాల నుంచి రవిబాబు, వరంగల్ ఆర్జేడీ కార్యాలయం నుంచి కే శ్రీనివాస్, పీ వెంకటేశ్వరరావుకు, శాంతినగర్ పాఠశాలకు కౌసర్, గర్ల్స్ హైస్కూల్‌కి సుమను నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీలు పొందిన ఉద్యోగులు సోమవారం విధుల నుంచి రిలీవ్ కావాలని పేర్కొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మలిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఇస్లావత్ లక్ష్మ**, తండ్రి: మీట్య, **వయస్సు** : 41సం॥లు, **నివాసం:** మహ్మదాపురం, ఇస్లావత్ తండ గ్రామం, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి:** ఖమ్మం జిల్లా అశ్వారెస్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం రెవిన్యూ మండలము, మహ్మదాపురం రెవిన్యూ గ్రామపంచాయితీ పరిధిలోని ఇస్లావత్ తండ గ్రామ పంచాయితీ పరిధిలోని ఇస్లావత్ తండ గ్రామ కంటము నందు గల H.No.2-87 (Assessment No. 236) నకు చెందిన RCC Roof గ గల గృహము మరియు సంబంధిత ఖాళీ స్థల గా గల విస్తీర్ణము : 161-44 చ॥గ॥ = 134-89 చ॥మీ॥, **దాక్యుమెంట్ నెం. 2863/2024,** నిర్మాణ వైశాల్యం RCC Roof House ( Inc Toilet) : 503-44 Sq. Fts మరియు అందు గల సమస్త ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, శానిటరీ సహితముగా గల స్థిరాస్తినకు హద్దులు :**తూర్పు** : గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర** : జతకుల ఖాళీ స్థలము, **ఉత్తరం** :ఇస్లావత్ ఆజామ్ & ఇస్లావత్ గోపి గార్ల గృహము, **దక్షిణం** : ఇస్లావత్ భీమ గారి గృహము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**OLD AGE HOME**

★ఒంటేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.

NT-325766-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునైనది ఏమనగా నా క్లయింటు అయిన శ్రీ ఎడెల్లి భిక్షం తండ్రి: రామయ్య Age: 47 సం॥, నివాసం: UPH కాలనీ, రాజీవ్‌నగర్, ఖానాపురం (హవేళీ) ఖమ్మం వారు శ్రీ రావూరి హనుమంతరావు తండ్రి నాగయ్య Age: 51 సం॥, నివాసం: చర్చి రోడ్, ఖమ్మం. గారి స్వాధీన అనుభవ హక్కు భుక్తములలో ఉన్నటువంటి ఈ క్రింద తెలిపిన షెడ్యూల్ స్థిరాస్తిని నా క్లయింటు కొనుగోలు చేయుటకు అంగీకరించి కొంత నగదును బయానాగా చెల్లించినారు. కావున ఈ క్రయ, విక్రయాలపై ఎవరికైనా ఏమైన అభ్యంతర, ఆక్షేపణలు ఉన్నయెడల నేటి నుండి 7 రోజులలోపు తెలియజేయగలరు. లేని యెడల నా క్లయింటు ఈ క్రయ, విక్రయాలపై ఎలాంటి అభ్యంతరాలు లేవని తలచి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. ఆ తరువాత వచ్చు ఎట్టి అభ్యంతరాలు చెల్లనేరవు. **షెడ్యూల్ ఆస్తి:** ఖమ్మం నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఖానాపురం హవేళీ రెవెన్యూ సర్వే నెం. 302/ఇ, 318/అ మిం.మలే ఖాళీ స్థలం. ప్లాటు నెం.8 విస్తీర్ణం 206-70 చ॥గజములు గల స్థిరాస్తికి హద్దులు: **తూర్పు:** ప్లాటు నెం.9, **పడమర:** 30'0 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాటు నెం.10, **దక్షిణం:** 30' వెడల్పు గల రోడ్డు.

**సం/- బొడ్డు ఉపేందర్**
న్యాయవాది, ఖమ్మం
సెల్: 9440677971

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

## కొనసాగుతున్న వాయుగుండం ప్రభావం
### జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడా వర్షాలు
### స్తంభించిన జనజీవనం

ఖమ్మం వ్యవసాయం, జూలై 21: బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రెండు రోజుల క్రితం వాయుగుండంగా మారింది. మూడురోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దట్టమైన మేఘాలు అలుముకోవడంతో రోజంతా చికటిమయంగా కనిపించింది. వర్షాలకు తోడు ఈదురుగాలుల ప్రబావం కొనసాగడంతో చిన్నారులు, వృద్ధులు ఇంటినుంచి బయటకు రాలేదు. నగరంలోని ఆయా కూడళ్లలోని దినసరి కూలీలు ఎక్కడా కనిపించలేదు. గడిచిన 24 గంటల్లో(శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు)జిల్లా వ్యాప్తంగా 14.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కల్లూరు మండలంలో 27.6 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదు కాగా మిగిలిన మండలాల్లో 10 నుంచి 20 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాగల రెండురోజుల పాటు సైతం జిల్లాలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

### 'లంకాసాగర్' పరిశీలన

పెనుబల్లి, జూలై 20: మండలంలోని లంకాసాగర్ ప్రాజెక్టును ఆదివారం జాయింట్ కలెక్టర్(జేసీ) మధుసూదన్ నాయక్, ఆర్డీవో రాజేంద్రగౌడ్ పరిశీలించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తహసీల్దార్ గంట ప్రతాప్, ఐబీ జేఈ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# వదలని వాన ముసురు

లంకాసాగర్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న అధనపు కలెక్టర్

వైరా టౌన్ : జలమయమైన రోడ్డు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వేంసూరు, జూలై 21: చెరువులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో రాజేందర్ హెచ్చరించారు. మండలంలోని ఊటవాగు, కట్టలేరు వాగులను ఆయన ఆదివారం పరిశీలించారు. తహసీల్దార్ ఎంఏ రాజు, ఎంపీవో రంజిత్ కుమార్, ఎస్సై వీరప్రసాద్ పాల్గొన్నారు.

### నీట మునిగిన రోడ్లు

వైరా టౌన్, జూలై 21: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పట్టణంలోని 12వ వార్డు రేచర్ల బజార్‌లో రోడ్లు నీట మునిగాయి. పారిశుధ్యం అధ్వానంగా మారింది. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు

వైరా రూరల్ : మాట్లాడుతున్న వైద్య సిబ్బంది

వేంసూరు : వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

వేంసూరు, జూలై 21: మండలంలోని చౌడవరంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని సత్తుపల్లి విజేత హాస్పిటల్ వైద్యులు నిర్వహించారు. షుగర్, ఈసీజీ పరీక్షలు చేశారు.

వైరా టౌన్, జూలై 21: స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ చీకటి భారవి నిర్వహించారు. డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వైరారూరల్, జూలై 21: వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని సువిధ జాగృతి ఎన్ఆర్ఐ ట్రస్ట్ నిర్వహించింది. మందులు ఇచ్చింది. ట్రస్ట్ చైర్మన్ వెంపటి నాగేశ్వరరావు, సభ్యులు వేంసాని వెంకటేశ్వరరావు, అమరనేని మన్మథరావు, వెంసాని రవికుమార్, ఇటుకల మురళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాకమిషన్‌తోనే విద్యారంగ సమస్యలకు పరిష్కారం

మాట్లాడుతున్న రంజాన్

కొణిజర్ల, జూలై 21: విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యాకమిషన్ ఏర్పాటే పరిష్కారమని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్ అన్నారు. కొణిజర్లలోని మండల కార్యాలయంలో ఆదివారం యూటీఎఫ్ మండల కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 317 జీవోలో నష్టపోయిన వారికి న్యాయం చేయాలని, ట్రైబర్ వెల్ఫేర్ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు జేడీఎస్‌వీ రమణ, లాల్ సయ్యద్, ఎం.ప్రసాదరావు, ఎ.నాగేశ్వరరావు, బీటీ ప్రసాద్, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు

రెయిన్ కోట్‌లను అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

మధిర, జూలై 21: మధిరలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత ఆదివారం అందజేశారు. మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షఫీఉల్లా, కౌన్సిలర్లు అప్పారావు, మాధురి, వంకాయలపాటి నాగేశ్వరరావు, మునుగోటి వెంకటేశ్వరరావు, హెల్త్ ఇన్‌చార్జ్ రేవతి తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన ఎమ్మెల్యే

బోనాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా టౌన్, జూలై 21: పట్టణంలోని నాల్గో వార్డులో ఆదివారం బోనాలు జాతర జరిగింది. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ బోనమెత్తారు.

## గూడ్స్ రైలు ఢీకొని 20 గొర్రెలు మృతి

ట్రాక్ వెంబడి గొర్రెల కళేబరాలు

పెనుబల్లి, జూలై 20: మండలంలోని పార్థసాధిపురం గ్రామ శివారులోని రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో సింగరేణి బొగ్గుతో వెళ్తున్న గూడ్స్ రైలు ఢీకొనడంతో ఇదే గ్రామంలోని జోగు నానయ్యకు చెందిన 20 గొర్రెలు మృతిచెందాయి. ఇవి ట్రాక్‌పై మేత మేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. నష్టం విలువ సుమారు రెండున్నర లక్షల రూపాయలు ఉంటుందని బాధితుడు నానయ్య కన్నీటిపర్యంతమయ్యాడు.

## కులగణన తక్షణం జరపాలి

మాట్లాడుతున్న సుంకర శ్రీను

రఘునాథపాలెం, జూలై 21: కులగణనపై ప్రకటనలు కాదని, తక్షణం అమలు చేయాలని సామాజిక విశ్లేషకుడు సుంకర శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక కార్యాలయంలో బీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకుడు పొడగంటి రాంబాబు అధ్యక్షతన జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కులగణన, బీసీల రిజర్వేషన్, భూ సమస్యలపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టీస్ చంద్రకుమార్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. దారా వెంకయ్య, దామాల వెంకటేశ్వర్లు, రాజు, ప్రభాకర్, ఆచారి, మట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

## అన్నదానం ప్రారంభం

ఖమ్మం, జులై 21: ఖమ్మం నగరంలోని సారథినగర్‌లో ఉన్న సాయిబాబా ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్లు కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ, తోట గోవిందమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తోట రామారావు, కన్నం ప్రసన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.